13

# 1 థెస్సలొనీకయులకు: నూతన క్రైస్తవులను బలపరచుట

## శీర్షిక

ఈ రచన దానిని పొందినవారి పేరుతో పిలువబడింది, మాసిదోనియాలోని థెస్సలొనీక పట్టణంలో జీవిస్తున్న క్రైస్తవులకు (1:1).

## పూర్వ చరిత్ర

మాసిదోనియా పిలుపును పౌలు అందుకున్న మీదట (అపొస్తలుల కార్యములు 16:9), అతడు మొదట ఫిలిప్పీలో ప్రకటించాడు. ("ఫిలిప్పీయులకు: క్రీస్తునందు ఆనందించుట" అనే వ్యాసాన్ని చూడు). అటు తరువాత 100 మైళ్లు పశ్చిమంగా ఇగ్నేసియన్ మార్గం గుండా థెస్సలొనీకకు వచ్చాడు (అపొస్తలుల కార్యములు 17:1–9). మధ్యధరా ఓడ రేవులలో థెస్సలొనీక చాలా ప్రాముఖ్యమైనది. అది ధనవంతమైనదే గాని దుష్టత్వంతో నిండినది. దానికి సమీపంలో మంచుతో కప్పబడిన వలింపస్ పర్వత ఏటవాలులు ఉన్నాయి. గ్రీకు కథలలోని దేవతలకు అవి నివాసంగా చెప్పబడేవి.

తన వాడుక చొప్పున, పౌలు తన సహచరులతో యూదుల యొద్దకు వెళ్లి, మూడు సబ్బాతు దినాలు సమాజ మందిరంలో మాట్లాడాడు. యూదుల్లో కొద్దిమంది మాత్రమే విశ్వసించారు, గ్రీకు దేశస్థులలో చాలమంది సువార్తను స్వీకరించారు (అపొస్తలుల కార్యములు 17:4). అవిశ్వాసులైన యూదులు, అసూయతో నిండుకొనినవారై కలహం రేపనారంభించారు. పౌలు, సీలలను కనుగొనకపోగా, వారిని చేర్చుకున్న క్రైస్తవులను పట్టణపు అధికారుల యొద్దకు ఈడ్చుకొనిపోయారు. అప్పుడు సహోదరులు పౌలు, సీల, తిమోతీలను బెరయవరకు పంపారు. కొద్ది కాలంలోనే థెస్సలొనీకయలోని యూదులు అక్కడికి కూడ వచ్చి కలహాన్ని రేపారు. మరోసారి పౌలు వెళ్లవలసి వచ్చింది. ఈసారి అతడు ఏథెన్సుకు చేరుకున్నాడు. పౌలైతే థెస్సలొనీకయలోని నూతనంగా క్రైస్తవులైనవారి పట్ల అక్కర కలిగియున్నాడు, కాని అతడు అక్కడికి తిరిగి వెళ్లలేకపోయాడు (2:17, 18). తిమోతి థెస్సలొనీకయనుండి సమాచారం తెచ్చాడు. అయితే అది పౌలు భయపడునట్టి సందేశమే. సాధారణ జీవిత సమస్యలకు తోడు, వారి యౌవన విశ్వాసంపైన మూడు విధములైన ఒత్తిడిలు ఉన్నాయి: (1) హింసింపబడడం, (2) తిరిగి తమ పాత జీవిత విధానానికే మళ్లాలనే శోధన, (3) అబద్ధ బోధ. పౌలు తిమోతిని తిరిగి థెస్సలొనీకకు పంపుతాడు (3:2, 3, 5). అటు తరువాత త్వరలోనే పౌలు కొరింథుకు వెళ్లాడు. మంచి వార్తతో తిమోతి వచ్చేవరకు పౌలు అక్కడ ఉన్నాడు: థెస్సలొనీకలోని సహోదరులు

ప్రాథమికంగా నమ్మకంగా నిలిచియున్నారు (3:6). థెస్సలొనీకయకు పౌలు తొలి పత్రిక వ్రాయడానికి ఏర్పడిన పరిస్థితి యిది. పౌలు యొక్క తొలి పత్రికలలో యిది ఒకటి; ఇదే మొదటిది కాకపోవచ్చు; ("గలతీయులకు: క్రీస్తునందు స్వాతంత్ర్యం" అనే వ్యాసం చూడు). వారి విషయమైన అక్కర చూపడం, ఆనందం వ్యక్తపరచడం; వారి విశ్వాసంలోని లోట్లను పూడ్చడం అనేవి ఈ పత్రికలోని ఉద్దేశాలు (3:10).

ఈ పత్రిక రచించిన కాలాన్ని గూర్చి ఖచ్చితంగా చెప్పవచ్చు: పౌలు కొరింథులో పని చేసే సమయంలో గల్లియోను అకయకు అధిపతిగా ఉన్నట్టు లూకా సూచించాడు (అపొస్తలుల కార్యములు 18:12), డెల్ఫిలోని శిలా శాసనం గల్లియోను ఆ పట్టణంలో ఉన్న కాలాన్ని సూచిస్తుంది. ఈ సమాచారాన్ని ఉపయోగించుకొని, రమారమి క్రీ.శ. 50 ప్రాంతంలో కొరింథునుండి 1 థెస్సలొనీకయకు ఉత్తరం వ్రాయబడింది.

**అవుట్‌లైన్**

వందన వచనం (1:1-4).

I. గుర్తు చేయడం ద్వారా పౌలు నూతన క్రైస్తవులను బలపరచుతున్నాడు: అది ఎలా *జరిగిందో* (1:5-3:13).
   - A. మీ మార్పును గుర్తు చేసికొనడం (1:5-10).
   - B. మీ మధ్య నేనెట్లు పని చేసియుంటినో జ్ఞాపకం చేసికొనండి (2:1-13).
   - C. నేను మిమ్మును ఎలా సంరక్షణ చేశానో జ్ఞాపకం చేసికొనండి (2:14-3:13).

II. హెచ్చరిక ద్వారా పౌలు నూతన క్రైస్తవులను బలపరచుతున్నాడు: అది ఎలా *ఉండాలి* (4:1-5:22).
   - A. పరిశుద్ధతయందు జీవించండి (4:1-12).
     1. జారత్వంనుండి దూరంగా ఉండుడి (4:1-8).
     2. ఒకరినొకరు ప్రేమించుకొంటూ యథార్థంగా ఉండుడి (4:9-12).
   - B. నిరీక్షణగలవారై జీవించుడి (4:13-5:11).
     1. క్రీస్తు మరల వస్తారు (4:13-18).
     2. ఆయన రాకకు సంసిద్ధులైయుండుడి (5:1-11).
   - C. సహాయకులుగా జీవించుడి (5:12-22).

ఆశీర్వచనము, సవాలు (5:23-28).

**మొదటి థెస్సలొనీకయులకు వ్రాసిన పత్రికనుండి పాఠాలు**

నూతన క్రైస్తవులను "క్రీస్తునందు శిశువులని" పిలిచారు (1 కొరింథీయులకు 3:1);

థెస్సలొనీకయలోని క్రైస్తవులు క్రీస్తునందు జన్మించిన శిశువులవంటివారే. థెస్సలొనీకయలోనివారికి పౌలు వ్రాసిన రెండు పత్రికలలోను అతని అప్రోచ్ బాధ్యతాయుతమైనది, తండ్రివంటిది. మొదటి ఉత్తరంలో, "స్తన్యమిచ్చు తల్లి తన సొంత బిడ్డలను గారవించునట్లుగా" (2:7), "తండ్రి తన బిడ్డలయెడల నడుచుకొనురీతిగా" (2:11) అంటూ పౌలు వర్ణించాడు. సరియైన దానిని జరిగించుడని అతడు వారిని అర్థించాడు. సాధువైన వైఖరి కొందరికి గిట్టుబాటు కానట్టు కన్పించగా, రెండవ ఉత్తరంలో, అతడు కఠినమైన రూపంలో వారికి ఆజ్ఞాపించాడు (2 థెస్సలొనీకయులకు 3:6; వగైరాలు). వేర్వేరు పరిస్థితులు, వేర్వేరు (అప్రోచ్‌లు) విధానాలు అవసరమౌతాయని ప్రతి తల్లి/తండ్రికి తెలుసు, ఆలాగే ప్రతి సువార్తికుడును, ఉపదేశకుడును ఉంటాడు.

వారి విశ్వాసంలో లోపించినదానిని పూరించడానికి పౌలు వ్రాస్తున్నాడు (3:9–13). వారి విశ్వాసాన్ని బలపరచడానికి రెండు సంగతులు అవసరమైయున్నాయి: (1) దేవుని వాక్యం చదవడం (రోమా 10:17), (2) దానికి లోబడడం (యాకోబు 2:20). ఈ రెండింటిని పౌలు కోరాడు.

దైవ తత్వ శాస్త్రం దృష్ట్యా, 1, 2 థెస్సలొనీకయులకు ప్రాముఖ్యమైనవి ఎందుకంటే అవి క్రీస్తు రెండవ రాకడను చర్చించాయి. క్రొత్త నిబంధనలోని ప్రతి 25 వచనాల్లో ఒకటి క్రీస్తు రెండవ రాకడను గూర్చి ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ప్రస్తావిస్తుంది. అది ప్రాముఖ్యమైన బైబిలు అంశమైయుంది. ఈ అంశానికి సంబంధించిన మన గ్రహింపుకు థెస్సలొనీకయుల ఉత్తరాలు సహాయపడతాయి.

క్రీస్తు భూమిమీద వెయ్యేండ్లు పరిపాలన చేయడానికి తిరిగి రానైయున్నాడని ఉపదేశించేవారు 4:13–18 "మహదానందం" గూర్చి చెప్పుతుందని, దుష్టులకు ముందు మంచివారు "మొదట" లేపబడతారని (16 వ.) ("మొదటి పునరుత్థానము"), మంచివారు క్రీస్తును ఆకాశంలో కలిసికుంటారని, అక్కడ వారు ఏడేండ్లు ఉంటారని వారంటారు. లేఖనాలు ఈ "rapture" (మహదానందాన్ని) గూర్చి ఏమియు చెప్పవు. ఆయనను కలిసికొనడానికి క్రీస్తునందు మృతులైనవారు *సజీవులైనవారికంటె* "మొదట" లేతురు (4:16). మంచివారు, చెడ్డవారు లేచేది ఒకే "కాలమని" యోహాను 5:28, 29 ఉపదేశిస్తుంది. ఒకే పునరుత్థానం ఉంది, దీని వెంటనే తీర్పు జరుగుతుంది (హెబ్రీయులకు 9:27).

---

## "మీరు పరిశుద్ధులగుటయే - దేవుని చిత్తము"
## (1 థెస్సలొనీకయులకు 4:3-7)

"పరిశుద్ధులగుట" అనే పదం 4:3–7లో ముమ్మారు కన్పిస్తుంది. పరిశుద్ధపరచబడుటను గూర్చి మనలో ఎక్కువ మందికి నిశ్చయత ఉండదు. పరిశుద్ధపరచబడిన వారందరు లేచి నిలవండి అంటూ Central church - Cleburne, Texasలో ప్రసంగించుతూ Glenn Wallace అడిగాడు. ఇద్దరు నిలిచారు: ఒక పెద్ద మరియు

part-time సువార్తికుడు. తక్కినవారికి పరిశుద్ధపరచబడింది లేనిది తెలియలేదు. నీవు దేవుని బిడ్డవైతే, నీకు యిష్టమైనా లేకపోయినా, నీవు అలా ఫీలైనా లేకపోయినా, నీవు నమ్మినా నమ్మకపోయినా, నీవు పరిశుద్ధపరచబడ్డావు!

I. పరిశుద్ధపరచబడుటకు నిర్వచనం.
  A. "పరిశుద్ధపరచబడడమంటే" "పాపములేని పరిపూర్ణత కాదు" కాని, "*ప్రత్యేకపరచబడుట*" అని అర్థం.
    1. స్థితిని లేక పరిస్థితిని ఈ పదం సూచించవచ్చు. అది మనం క్రైస్తవులవ్వడాన్ని గూర్చి సూచిస్తుంది (1 కొరింథీయులకు 6:11). ప్రతి క్రైస్తవుడును ప్రత్యేకపరచబడిన పరిశుద్ధుడే.
    2. 4:3–7లో ఉపయోగింపబడినట్టు, ఈ పదం జీవిత విధానాన్ని సూచించవచ్చు. అన్యజనులు నడుచుకొనునట్లు మనం యికమీదట నడుచుకొనవలదని సవాలు చేయబడ్డాం (5 వ.; "కామాభిలాష" NASB, KJVలో "concupiscence" అని అన్నా అదే).
  B. ఈ పదము సమర్పణ, ఒక పని కొరకు వేరుగానుంచబడుట అనే భావాన్ని కలిగియుంటుంది. అంటే ఒక ప్రత్యేకమైన ఉద్దేశం కొరకు ప్రత్యేకింపబడుట అని అర్థం. ఇది మన మూల వాక్యములో గుప్తమైయుంది (2 తిమోతి 2:20, 21 చూడు).
    1. ప్రతివానిలా ఉండడం అనే కోర్కె బహు అపాయకరమైనది. వ్యత్యాసంగా ఉండగలగడానికి మనకు ధైర్యం అవసరం (రోమా 12:2; 2 కొరింథీయులకు 6:17, 18; యాకోబు 4:4; దానియేలు 1; 3; 6).
    2. ప్రత్యేకమైన విధానంలో మనం దేవునికి చెందినవారము; మనం అలా జీవించాలి (1 కొరింథీయులకు 6:20).
  C. "పరిశుద్ధత" (holiness) అనేది "పరిశుద్ధపరచబడుట" అనే మూల పదంనుండి వస్తుంది. "పరిశుద్ధత" అనేది దైవభక్తి, (holiness) అంటే "దేవునివలె ఉండడం" మీద నొక్కి చెబుతుంది.
    1. దేవుడు పరిశుద్ధుడు (యెషయా 6:3; ప్రకటన 4:8), గనుక మనం కూడ పరిశుద్ధులుగా ఉండాలి (లేవీయకాండము 20:7). "మిమ్మును పిలిచినవాడు పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులైయుండుడి" – "నేను పరిశుద్ధుడనై యున్న ప్రకారము మీరును పరిశుద్ధులైయుండుడని" వ్రాయబడియున్నది (1 పేతురు 1:15, 16).
    2. వ్యత్యాసమైనదానిని లోకం యిష్టపడదు. అయితే దేవుని పిల్లలుగా

మనకు ఆ సవాలు యివ్వబడి ఉంది (తీతు 2:14; 1 పేతురు 2:9). మనం వ్యత్యాసమైనవారము గనుక మనం వ్యత్యాసంగానే ప్రవర్తించాలి. మన దేవుడు, మన రాజు, మన రాజ్యము, మన విలువలు, మన గమ్యం వ్యత్యాసమైనవి.

II. పరిశుద్ధపరచబడడం యొక్క ప్రదర్శన (4:3-7).
   A. "జారత్వమునకు దూరముగా ఉండుడి" (3 వ.).
      1. "మీరు జారత్వమునకు దూరముగా ఉండుటయే దేవుని చిత్తము." లైంగిక పవిత్రత దేవుని బిడ్డ యొక్క యిష్టమునకు విడిచిపెట్టబడింది కాదు.
      2. పరిశుద్ధపరచబడుటకు ఒక ఉదాహరణ "లైంగిక అవినీతినుండి" లేక సాధారణమైన లైంగిక పాపంనుండి తొలిగిపోవడం.
   B. "తన తన ఘటమును ఎట్లు కాపాడుకొనవలెనో అది యెరిగియుండుటయే దేవుని చిత్తము" (4 వ.).
      1. "ఘటము" అనేది ఒకని సొంత శరీరాన్ని గూర్చి సూచింపవచ్చు (1 సమూయేలు 21:5; 2 కొరింథీయులకు 4:7 గమనించు). మనము మన వాంఛలను వశపరచుకొన నేర్చుకోవాలి.
         ఎ. వాంఛయు, సెక్స్ తప్పు కానేరవు. దేవుడే సెక్స్ నిర్మాత. సరియైన పరిస్థితిలో అది రైట్: "వివాహము అన్ని విషయములలో ఘనమైనదిగాను, పానుపు నిష్కల్మషమైనది గాను ఉండవలెను; వేశ్యాసంగులకును వ్యభిచారులకును దేవుడు తీర్పు తీర్చును" (హెబ్రీయులకు 13:4).
         బి. కాని సమయంలో, కాని వ్యక్తితో, కాని చోట సెక్స్ తప్పు. అంటే, లేఖనానుసారమైన వివాహానికి వెలుపల, నీ సొంత మేట్‌తో కాకుండ అది తప్పు. "జారత్వమునకు దూరముగా పారిపోవుడి. మనుష్యుడు చేయు ప్రతి పాపమును దేహమునకు వెలుపల ఉన్నది గాని జారత్వము చేయువాడు తన సొంత శరీరమునకు హానికరముగా పాపము చేయుచున్నాడు" (1 కొరింథీయులకు 6:18).
      2. "ఘటము" అనే పదం ఒకని భార్యను సూచించవచ్చు (1 పేతురు 3:7).
         ఎ. లేఖనానుసారమైన తన భార్య/భర్తతో సరియైన సంబంధం కలిగియుండడం లైంగిక అవినీతికి మహా గొప్ప అంతరాయం (1 కొరింథీయులకు 7:2-5; సామెతలు 5:15, 18-20).
         బి. యువకులారా, మీరు జీవితంలో చేసికొనే మహా గొప్ప

నిర్ణయం ఎవరిని వివాహమాడుతారనేదే!

C. "... తన సహోదరుని మోసము చేయకుండవలెను" (6 వ.).

1. పరిశుద్ధపరచబడడానికి పౌలు రెండు కారణాలను యివ్వవచ్చు: లైంగిక అపవిత్రతనుండి తొలిగిపోండి, మీ వ్యాపార లావాదేవీలలో యథార్థంగా ఉండండి. వ్యాపార లావాదేవీలు పరిశుద్ధతను సూచించవచ్చు, దాని లోపాన్ని సూచించవచ్చు. పౌలు లైంగిక అపవిత్రతను గూర్చియే యింకా మాట్లాడుతూ ఉండవచ్చు.
   - ఎ. సాధారణమైన "any" (KJV) అనే పదాన్ని "matter"కు ముందు తర్జుమాదారులు చేర్చారు.
   - బి. "Matter" అనే పదానికి ముందు గ్రీకులో definite article ఉంది: "the matter." పౌలు చర్చిస్తున్నది ఏ విషయం? లైంగిక పాపం.
2. *లైంగిక పాపము యితరులను బాధిస్తుంది:* మన మేట్స్‌ను, యితరుల మేట్స్‌ను, మన తలిదండ్రులను, సంఘాన్ని బాధిస్తుంది. లైంగిక పాపము "తమాషాయు, ఆటలును" కావు. అది యితరులతో మన బాంధవ్యాన్ని నాశనం చేస్తుంది; అది దేవునితో మనకున్న బాంధవ్యాన్ని సహా నాశనం చేస్తుంది!

ముగింపు

A. మనం ఎలా జీవించేది దేవునితో మనకున్న బాంధవ్యం దగ్గరకు వెళ్లుతుంది. "పొతీఫరు నన్ను చంపుతాడు, గనుక నేను జారత్వం చేయనని" యోసేపు అనలేదు, "నేనెట్లు ఇంత ఘోరమైన దుష్కార్యము చేసి దేవునికి విరోధముగా పాపము కట్టుకొందునని" చెప్పాడు (ఆదికాండము 39:9). ఇంకో మాటలో చెప్పాలంటే, "నేను దేవునికి చెందినవాడను. ప్రత్యేక విధానంలో నేను ఆయనవాడను. నేను పరిశుద్ధపరచబడినవాడను, పరిశుద్ధుడను. నేను దీన్ని చేయలేను!"

B. నీవు పరిశుద్ధపరచబడ్డావా? నీవు క్రైస్తవుడవా? నీవు అలా జీవిస్తున్నావా?